ChimataMusic.com

# తెలి మంచు కరిగింది తలుపు తీయనా..

**చిత్రం: స్వాతి కిరణం (1992)**

**పాడినవారు: వాణి జయరాం**

**గీత రచయిత: సిరివెన్నెల**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

తెలి మంచు కరిగింది తలుపు తీయనా.. ప్రభూ..

ఇల గొంతు వణికింది పిలుపునీయనా.. ప్రభూ!!

తెలి మంచు కరిగింది తలుపు తీయనా.. ప్రభూ..

ఇల గొంతు వణికింది పిలుపునీయనా.. ప్రభూ!!

నీ దోవ పొడవునా కువకువల స్వాగతము..

నీ కాలి అలికిడికి మెలకువల వందనము!!

తెలి మంచు కరిగింది తలుపు తీయనా.. ప్రభూ..

ఇల గొంతు వణికింది పిలుపునీయనా.. ప్రభూ.. ఊ ఉ ఊ!!

**చరణం 1:**

ఈ పూల రాగాల పులకింత గమకాలు.. గారాబు కవనాల గాలి సంగతులు..

ఈ పూల రాగాల పులకింత గమకాలు.. గారాబు కవనాల గాలి సంగతులు!!

నీ చరణ కిరణాలు పలుకరించిన చాలు..

పల్లవించును ప్రభూ పవళించు భువనాలు!!

భానుమూర్తీ..

నీ ప్రాణ కీర్తన విని..

పలుకని.. ప్రణతులని ప్రణవ శృతిని..

పాడనీ ప్రకృతిని ప్రథమ కృతిని!!

తెలి మంచు కరిగింది తలుపు తీయనా.. ప్రభూ.. ఊ ఊ..

## చరణం 2:

భూపాల నీ మ్రోల ఈ వేల గానాలు.. నీ రాజసానికవి నీరాజనాలు..

భూపాల నీ మ్రోల ఈ వేల గానాలు.. నీ రాజసానికవి నీరాజనాలు!!

పసరు పవనాలలో పసి కూన రాగాలు..

పసిడి కిరణాల పడి పదును దేరిన చాలు..

తలయూచూ..

కలిరాకు బహుపరాకులు విని..

దొరలని.. దోర నగవు దొంతరనీ..

తరలనీ దారి తొలగి రాతిరిని!!

తెలి మంచు కరిగింది తలుపు తీయనా.. ప్రభూ..

ఇల గొంతు వణికింది పిలుపునీయనా.. ప్రభూ!!

నీ దోవ పొడవునా కువకువల స్వాగతము..

నీ కాలి అలికిడికి మెలకువల వందనము!!

తెలి మంచు కరిగింది తలుపు తీయనా.. ప్రభూ..

ఇల గొంతు వణికింది పిలుపునీయనా.. ప్రభూ.. ఊ ఉ ఊ!!